# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేదీ: 25-04-2016**

ఇండో - యూకె ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో వెయ్యి పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కావాల్సిన సహకారం అందించడానికి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అంగీకరించారు. హాస్పిటల్ కు కావాల్సిన స్థలం సమకూర్చడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందిస్తామని చెప్పారు. ఇండో-యుకె ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చైర్మన్ ప్రొఫెసర్ మైక్ పార్కర్, గ్రూప్ సిఇవో డాక్టర్ అజయ్ రంజన్ గుప్తా, భారత్ లో బ్రిటన్ డిప్యూటీ కమిషనర్ మైక్ నితావ్రికాన్సిస్, భారత ప్రభుత్వ ఇన్వెస్ట్ ఇండియా గ్రూప్ మేనేజర్ ఉదయ్ మంజాల్ తదితరులు సోమవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని హంగులతో మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ పెడతామని ఇండో - యూకె ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రతినిధులు వెల్లడించారు. పూర్తిగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో నిర్మించే ఆసుపత్రికి కావాల్సిన స్థలం ఇవ్వాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. నగర శివార్లలో ఔటర్ రింగు రోడ్డు సమీపంలో స్థలం ఇవ్వడానికి సిఎం అంగీకరించారు. స్థలం ఎంపిక తర్వాత ఎంవోయు కుదుర్చుకోవడానికి నిర్ణయం జరిగింది.

సమావేశంలో మంత్రులు డాక్టర్ లక్ష్మారెడ్డి, తన్నీరు హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సిఎంఓ ముఖ్యకార్యదర్శి నర్సింగ్ రావు, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి తివారి, టిఎస్ఐఐసి ఎండి ఇవి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**